పల్లె పరవశించెను..

పెద్ద పండుగతో పల్లెలు పరివశించిపోయాయి. ఆదివారం సంక్రాంతి..సోమవారం కనుమ పండుగను సంప్రదాయబద్ధంగా ప్రజలు జరుపుకున్నారు. డూడూ బసవన్నల సందడి.. హరిదాసుల కీర్తనలతో ఊరూరా ఉత్సవ శోభను సంతరించుకున్నాయి. జంగమయ్యకు దానధర్మాలు చేసి పెద్దలను గుర్తు చేసుకున్నారు. రంగవల్లికలతో వీధులు కలర్‌ఫుల్‌గా మారాయి. కొత్త దుస్తులు ధరించిన యువతీ యువకులు వీధుల్లో కేరింతలతో సందడి చేశారు. కనుమ నేపథ్యంలో రైతులు పశువులను అందంగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. చిన్నారులు రంగురంగుల గాలిపటాలను ఎగురవేస్తూ మురిసిపోయారు. ఆడపిల్లలు..అల్లుళ్ల రాకపోకలతో ఇళ్లన్నీ కొత్త సొబగును సంతరించుకున్నాయి. గ్రామ కమిటీలు నిర్వహించిన వివిధ పోటీల్లో యువతీ యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు.


కవిటిలో ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం


కవిటి అగ్నికుల క్షత్రి వీధిలో ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్న దృశ్యం


కవిటిలో: దారుశిల్పి గుప్పి షణ్ముఖరావును సత్కరిస్తున్న దృశ్యం.


ఇచ్ఛాపురం రూరల్: బంగార్రాజు గెటప్‌లో ఎం.తోటూరుకు చెందిన చిన్నారులు


ఇచ్ఛాపురం రూరల్: గాలిపటం ఎగురవేస్తున్న చిన్నారులు


ఇచ్ఛాపురం రూరల్: బూర్జపాడులో సంక్రాంతి వేడుకల్లో మహిళలు


ఎలాస: మాకన్నపల్లిలో సంక్రాంతి సంబరాలు


కోటబొమ్మాళి: కొత్తమ్మతల్లి గుడిలో గోపూజ నిర్వహిస్తున్న దృశ్యం


కంచిలి: సంప్రదాయ దుస్తుల్లో మహిళలు


నందిగాం:చిన్నిలవునిపల్లిలో మ్యూజికల్ చైర్ ఆడుతున్న చిన్నారులు


నందిగాం: మదనాపురంలో ముగ్గుల పోటీ నిర్వహిస్తున్న దృశ్యం


వజ్రపుకొత్తూరు: సందడిగా నిర్వహిస్తున్న ముగ్గులు పోటీలు


వజ్రపుకొత్తూరు రూరల్: డూడూ బసవన్నకు దానం ఇస్తున్న చిన్నారి


వజ్రపుకొత్తూరు: కనుల పండుగ వేళ పశువులకు ఆహారం పెడుతూ..


కంచిలి:మండపల్లి వానప్రస్థాశ్రమంలో గోమాతకు పూజలు


ఇచ్ఛాపురం: గోమాతకు ప్రత్యేక పూజలు చేస్తున్న స్థానికులు


టెక్కలి: రావివలస ఎండల మల్లన్న దేవస్థానంలో గోవులను పూజిస్తున్న మహిళలు


ఇచ్ఛాపురం: గాలిపటాల పోటీల్లో స్థానికులు


కాశీబుగ్గ: సందూరులో జీవాల పండుగ చేస్తున్న యాదవ కులస్తులు


సోంపేట: పలాసపురంలో వివిధ పోటీల విజేతలకు బహుమతులు అందజేస్తున్న జెడ్పీటీసీ సభ్యురాలు తడక యశోద, సర్పంచ్ జోగారావు


మందస: జిల్లుండలో గోవుకు పూజ చేస్తున్న దృశ్యం

క్లుప్తంగా

ఉన్నత ఉద్యోగం సాధించిన యువకుడికి సత్కారం


కిరణ్, ప్రవీణ్‌లకు సన్మానిస్తున్న దృశ్యం

పలాస: జాతీయ స్థాయిలో 823వ ర్యాంకు సాధించి జీఎస్టీ ఇన్‌స్పెక్టర్‌గా ఉన్నతమైన ఉద్యోగాన్ని సాధించిన సాహుకారి కిరణ్‌ను ఆదర్శంగా తీసుకోవాలని బొడ్డపాడు సర్పంచి తామాడ మదన్ అన్నారు. గ్రామంలోని అమర వీరుల స్మారక మందిరంలో సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కిరణ్‌తోపాటు నూతనంగా సైనిక ఉద్యోగం పొందిన ప్రవీణ్‌ను గ్రామస్తులు ఘనంగా సత్కరించారు. ప్రవీణ్ సైనిక రంగంలో దేశానికి మరింత ఉన్నతమైన సేవలు అందించాలన్నారు. కార్యక్రమంలో యు.వి.వి.ప్రధాన కార్యదర్శి బొడ్డు చిన్నారావు, గౌరవ అధ్యక్షుడు బి.ఓంకార్ మాస్టార్ పాల్గొన్నారు.

పరామర్శ


హేమసుందరరాజును పరామర్శిస్తున్న తిలక్

కోటబొమ్మాళి: కమలనాభపురం గ్రామానికి చెందిన కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ సంపతి రావు హేమసుందరరాజు, స్థానిక సర్పంచ్ ధనలక్ష్మి దంపతుల ఏకైక కుమార్తె కుమారి (20) సోమవారం వేకువజామున మరణించారు. సమాచారం తెలుసుకున్న కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్, జెడ్పీటీసీ సభ్యుడు దుబ్బ వెంకటరావు, నందిగాం ఎంపీపీ శ్రీరామమూర్తి, పీఏసీఎస్ అధ్యక్షుడు కురమాన బాలకృష్ణ, వైఎస్సార్‌సీపీ నాయకుడు చింతాడ గణపతి, రోణంకి మల్లేశ్వరరావు, అన్నెపు రామారావు, ఎస్.వినోద్ తదితరులు కుమారి అంత్యక్రియల్లో పాల్గొన్నారు. హేమసుందరరాజు కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు.

నిరుపేదకు ఆర్థిక సాయం


సాయం అందజేస్తున్న ఎస్‌జీఎఫ్ సభ్యులు

ఇచ్ఛాపురం రూరల్: నీలాపుపుట్టుగ గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబం మజ్జి పున్నీ దంపతులకు స్పెసెల్ గాయ్స్(ఎస్‌జీఎఫ్) ఫౌండేషన్ వారు సోమవారం రూ.5 వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఇటీవల ఈ దంపతుల కుమార్తె సంతోషి క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ మృతి చెందింది. ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న ఈ కుటుంబానికి ఆర్థిక సాయం అందించామని సభ్యులు పేర్కొన్నారు.

గిరిజనులకు ఆహార పొట్లాల పంపిణీ

కంచిలి: నువాగడ కాలనీలోని గిరిజనులకు సోంపేటకు చెందిన సత్యసాయి సేవా సమితి వారు ఆహార పొట్లాలను కనుమ పండగ సందర్భంగా సోమవారం పంపిణీ చేశారు. సమితి సభ్యులు ఇంటింటికి వెళ్లి బిర్యానీ, హల్వా, స్వామి వారి ఫొటో, విభూతి ప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో ఈపరి రవికుమార్, తిరుమల, ప్రవీణ్, శ్రీను, వుట్ల చిన్ని తదితరులు పాల్గొన్నారు.

టెక్కలి రైల్వే స్టేషన్‌కు జనం తాకిడి


రద్దీగా ఉన్న టెక్కలి రైల్వే స్టేషన్

టెక్కలి: సంక్రాంతి నేపథ్యంలో స్వగ్రామాలకు వెళ్లి..వచ్చేవారితో టెక్కలి రైల్వే స్టేషన్ సోమవారం రద్దీగా కనిపించింది. నౌపడ–గుణుపూర్ మార్గంలో అటు ఒడిశా..ఇటు ఆంధ్రా ప్రాంతాలను కలుపుతూ టెక్కలిలో రైల్వే స్టేషన్ ఉంది. ఒక వైపు విశాఖ.. మరో వైపు గుణుపూర్ ప్రాంతాలకు వెళ్లేవారితో రైల్వే స్టేషన్ రద్దీగా కనిపించింది.

కళాకారులను ప్రోత్సాహించాలి

సోంపేట: కళాకారులను ప్రోత్సహించి కళలను కాపాడాలని ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్ అన్నారు. జింకిభద్ర గ్రామంలో సోమవారం నిర్వహించిన ముఖలింగేశ్వర స్వామి వర్ధంతి కార్యక్రమంలో పాల్గొ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మండలంలోని పలువురు కళాకారులను దుశ్శాలువలో సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో కంచిలి విద్యాశాఖాధికారి ఎస్.శిరాంప్రసాద్, తామడ చంద్రశేఖర్, కళాకారులు పాల్గొన్నారు.

యువకుడు ఆత్మహత్యాయత్నం

కాశీబుగ్గ: మున్సిపాలిటీ పరిధి పెంటవీధికి చెందిన యువకుడు రూమ్ క్లీనింగ్‌కు వాడే లైజాల్ ద్రావణాన్ని తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. తన ప్రేయసి సంక్రాంతికి పిలుపు చేసినా అత్తమామలు పిలవకపోవడంతో మనస్తాపానికి గురయ్యాడు. ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు.

ఉత్సాహంగా క్రీడా పోటీలు


వజ్రపుకొత్తూరు: విజేతలకు ట్రోఫీని అందిస్తున్న నిర్వాహకులు


వజ్రపుకొత్తూరు: ఉత్సాహంగా సాగుతున్న కబడ్డీ పోటీలు

వజ్రపుకొత్తూరు: పీఎంపురం పంచాయతీ సీఎంపురంలో సక్రాంతి పండగ పురస్కరించుకుని 'నేను సైతం యూత్' ఆధ్వర్యంలో పలాస నియోజకవర్గ స్థాయి కబడ్డీ పోటీలు ఉత్సాహంగా జరిగాయి. ఈ పోటీల్లో చిన్నమురహరిపురం జట్టు విజేతగా నిలిచింది. ఫైనల్స్‌లో సంతబొమ్మాళి మండల సీతానగరం (శ్యామ్ సెవెన్), వజ్రపుకొత్తూరు మండలం చిన్నమురహరిపురం గ్రామాల జట్లు తలపడ్డాయి. చిన్నమురహరిపురం(నేను సైతం) జట్టు 37 పాయింట్లు సాధించి విజేతగా నిలవగా, 21 పాయింట్లు సాధించి సీతానగరం ద్వితీయ స్థానాన్ని దక్కించుకుంది. శివరాంపురం (తృతీయ), కామన్ ధర్డ్ విభాగంలో అమలపాడు నిలిచినట్టు నిర్వాహకులు ప్రకటించారు. స్థానిక సర్పంచ్, అగ్నికుల క్షత్రియ సంఘం జిల్లా అధ్యక్షుడు గొరకల వసంత రావు, పీఎంపురం గ్రామాభివృద్ధి సంఘం అధ్యక్షుడు కె.గోపాల్, ఎంపీటీసీ సభ్యుడు జి.వసంతరావు, సచివాలయ కన్వీనర్ గొరకల రామారావుల చేతుల మీదుగా విజేతలకు వరుసగా రూ.8 వేలు, రూ.6 వేలు, రూ.4 వేలు నగదు, షీల్డులను అందజేశారు. కార్యక్రమంలో బొడ్డు దాసు, ఇల్లుమల్ల చలపతిరావు, అంగ కుసవన్న, జి. గోపాలక్రిష్ణ, సింహాచలం, దుర్యోధన, బి. వాసు, ఇల్లుమల్ల తులసీరావు, బి.మురళీ, జోగారావు, అంగ శివ పాల్గొన్నారు.

కొమరల్తాడలో..

వజ్రపుకొత్తూరు: కొమరల్తాడలో అభ్యుదయ సేవా సమితి అధ్వర్యంలో కబడ్డీ పోటీలు ఉత్సాహంగా జరిగాయి. విజేతలకు నగదు, షీల్డ్‌లను నిర్వాహకులు అందజేశారు. కార్యక్రమంలో సేవా సంఘం ప్రతినిధులు టి.లక్ష్మణరావు, ఎం.మహేష్, సీహెచ్ రవి, ఎం.లక్ష్మణ్ పాల్గొన్నారు.

క్రీడలతో ఉజ్వల భవిష్యత్

సోంపేట: యువత క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని సోంపేట సీఐ రవిప్రసాద్, విశాఖ కేజీహెచ్ ప్రొఫెసర్ ఉలాల కొండదరామ్ అన్నారు. సోంపేట ఫ్రెండ్స్ క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో డేఅండ్ నైట్ క్రికెట్ పోటీలను ఆదివారం రాత్రి సీఐ ప్రారంభించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కమిటీ అధ్యక్షుడు తడక జోగారావు, కవిటి ఎంపీపీ కడియాల ప్రకాష్, నగికి శరత్, ఫ్రెండ్స్ క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.



సోంపేట: కార్యక్రమంలో పాల్గొన్న ఆహ్వానితులు


కంచిలి: ఎస్.ఆర్.సి.పురం జట్టుకు బహుమతులు ప్రదానం చేస్తున్న దృశ్యం

బూరగాంలో..

కంచిలి: బూరగాంలో యువ భారత్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఇచ్ఛాపురం, పలాస నియోజకవర్గాల స్థాయి క్రికెట్ పోటీలు జరిగాయి. విజేతగా ఎస్.ఆర్.సి.పురం జట్టు నిలిచింది. ఫైనల్ పోరు సోమవారం బూరగాం–ఎస్ఆర్‌సీపురం జట్ల మధ్య జరిగింది. ఇందులో విజేతగా నిలిచిన బూరగాం జట్టుకు రూ.7 వేలు ప్రైజ్ మనీతోపాటు షీల్డును మాజీ సర్పంచ్ సర్వేశ్వరరావు, అప్పారావుల చేతుల మీదుగా అందజేశారు. యువభారత్ యువజన సంఘం ప్రతినిధులు బడియా గాంధీ, మాజీ సర్పంచ్ కప్పు గోపీనాథ్, మన్మథరావు, లాయర్ రాజు, వల్లభరావు పాల్గొన్నారు.

గిరిజనులకు సాయం

కాశీబుగ్గ: బ్రాహ్మణతర్లా గ్రామంలోని నడిమివీధిలో ఆదివాసులు శివకేశవ భజన మందిరం మండపంపై నృత్యం ప్రదర్శించారు. వీరికి స్థానికులు ఆర్థిక సాయం చేశారు. కార్యక్రమంలో స్థానికులు కర్ర గంగాధర్, సీమ బాలరాజు, వట్టి వెంకట్‌రావు పాల్గొన్నారు.

19 నుంచి భల్లూకగిరిపై భగవద్గీత మహాయజ్ఞం

మందస: వీరగున్నమ్మపురం, కుంటికోట, పిడిమందస గ్రామాల పరిధిలోని భల్లూకగిరిపై ఉన్న శ్రీరామానంద యోగాశ్రమంలో ఈనెల 19 నుంచి ఫిబ్రవరి 5వ తేదీ వరకు శ్రీమద్‌భగవద్గీత మహాయజ్ఞాన్ని నిర్వహించనున్నట్టు ఆశ్రమాభివృద్ధి కమిటీ ప్రతినిధులు చెప్పారు. జైగురుదత్త ఆశ్రమ పీఠాధిపతి బ్రహ్మచారి శ్రీనిర్విషయానంద ఆధ్వర్యంలో యోగిమాత పుణ్యారాధన తిథితో కార్యక్రమాలు ప్రారంభమవుతాయన్నారు. యోగిమాతభారతి, అభేదానందస్వామిజీభారతి, జ్యోతిర్మయిభారతి, కూర్మానందస్వామిజీభారతి, సుద్ధానందస్వామిజీ భారతి శిష్యబృందంతో 18 రోజుల పాటు ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరుగుతాయని, భక్తులు మహాయజ్ఞాన్ని విజయవంతం చేయాలని కోరారు.

సేవే దైవం

మందస: సంక్రాంతి పండుగ వేళ పలువురు తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. పేదలకు వస్త్ర, అన్నదానాలు చేసి ఆదర్శంగా నిలిచారు. బిన్నళమదనాపురం పంచాయతీ వెంకటవరదరాజపురం గ్రామానికి చెందిన కొర్ల కన్నారావు, కవిత దంపతులు సుమారు 535 మందికి చీరలు, లుంగీలు, పంచెలు, తువ్వాళ్లను తల్లిదండ్రులు స్వర్గీయ కొర్ల కంగాళి, కళావతి జ్ఞాపకార్థం అందజేశారు.

ఎన్ఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో..

కవిటి: సంక్రాంతి వేడుకల్లో భాగంగా కొత్తపుట్టుగ కేంద్రంగా నిర్వహిస్తున్న నర్తు రామారావు చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో వస్త్రదానం చేశారు. ఇందులో భాగంగా ఏపీ గ్రీనింగ్అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్మన్ నర్తు రామారావు, మాజీ ఎంపీపీ నర్తు చామంతి ఆధ్వర్యంలో 50 మంది వృద్ధులు, పేదల మహిళలకు దుప్పట్లు, 5 కిలోల వంతున బియ్యం వితరణగా అందించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మత్స్యకార నాయకుడు ఉప్పాడ శేషయ్య పాల్గొన్నారు.

లొద్దభద్రలో..

పలాస: లొద్దభద్ర గ్రామంలో లలిత కళారంజని అధ్యక్షుడు కొత్తపల్లి చిన్నాచారి 250 మందికి వస్త్రాలు, నిత్యవసరాల సరుకులను పంపిణీ చేశారు.

బొడ్డకాళీ గ్రామంలో..

ఇచ్ఛాపురం రూరల్: హరిపురం సర్పంచ్ చల్లా కృష్ణారెడ్డి దంపతులు బొడ్డకాళీ గ్రామంలోని వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఏటా తమ తల్లిదండ్రులు లక్షయ్యరెడ్డి, తరిణమ్మల జ్ఞాపకార్థం వస్త్రదానం చేస్తుంటామన్నారు.

సోంపేటలో..

సోంపేట: సోంపేటకు చెందిన వస్త్రాల వ్యాపారి బి.సురేష్ పేదలు, పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు వస్త్రాలు పంపిణీ చేశారు. సర్పంచ్ నగిరి ప్రభావతి, ఉపసర్పంచ్ మల్లా వెంకటరమణ పాల్గొన్నారు.

కుట్టుమిషన్లు అందజేత..

ఇచ్ఛాపురం: రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో 24 మందికి ఎలక్ట్రికల్ మోటారుతో పని చేసే కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. రోటరీక్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు మాటూరు నవీన్‌కుమార్, సప్పటి రోహిత్, రోటరీ అసిస్టెంట్ గవర్నర్ దక్కత కృష్ణమూర్తి రెడ్డి, రోటేరియన్లు వల్లంపాటి సురేష్, రమణ, జోహార్‌ఖాన్ పాల్గొన్నారు.


కవిటి: కొత్తపుట్టుగలో వృద్ధులకు వస్త్రదానం చేస్తున్న నర్తు రామారావు దంపతులు


మందస: పేదలకు వస్త్రదానం చేస్తున్న కొర్ల కన్నారావు, కవిత దంపతులు


పలాస: పేదలకు నూతన వస్త్రాలు అందజేస్తున్న చిన్నాచారి


ఇచ్ఛాపురం రూరల్: దుప్పట్లు పంపిణీ చేస్తున్న సర్పంచ్ కృష్ణారెడ్డి


సోంపేట: పేదలకు వస్త్రాలు అందజేస్తున్న సర్పంచ్ నగిరి ప్రభావతి


ఇచ్ఛాపురం: కుట్టుమిషన్లు పంపిణీ చేస్తున్న రోటరీక్లబ్ ప్రతినిధులు